## రెసిడెన్షియల్ జోన్‌గా మార్చడంపై హర్షం



విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కార్పొరేటర్లు, కాలనీవాసులు

బడంగ్‌పేట, అక్టోబర్10 : బాలాపూర్ మండల పరిధిలోని అల్మాస్‌గూడ, బడంగ్‌పేటలో ఉన్న పలు సర్వే నెంబర్ల పరిధిలోని గ్రీన్ జోన్, ఓపెన్ జోన్ ఎత్తివేస్తూ రెసిడెన్షియల్ జోన్‌గా మార్చడంపై బడంగ్‌పేట ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బడంగ్‌పేట అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బీమిడి జంగారెడ్డి, గ్రీన్ బెల్టు వ్యతిరేక పోరాట సమితి నాయకుడు మోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్‌లో విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడంగ్‌పేట, అల్మాస్‌గూడ రెవెన్యూ పరిధిలో 52 ఎకరాల 996 గంటల భూమిని రెసిడెన్షియల్ జోన్‌గా మారుస్తూ ప్రభుత్వం ఈ నెల 5న ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డికి ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

## మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



'వరల్డ్ మెంటల్ హెల్త్ డే'లో పాల్గొన్న గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, హెచ్‌వోడీలు, సైకియాట్రి వైద్యులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 10 : మానవ జీవితం విలువైనదని, మానసిక సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్, అదనపు డీఎంఈ డాక్టర్ ఎం.రాజారావు అన్నారు. గాంధీ దవాఖాన ప్రధాన ద్వారం వద్ద మంగళవారం 'వరల్డ్ మెంటల్ హెల్త్ డే'ను పురస్కరించుకుని గాంధీ దవాఖాన సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్, ఓపెన్ మైక్ కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీ దవాఖాన సైకియాట్రి విభాగం హెచ్‌వోడీ, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎం.ఉమాశంకర్ మాట్లాడుతూ సైకియాట్రిస్ట్ వద్దకు వెళితే కౌన్సిలింగ్ ద్వారా మానసిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. గాంధీ దవాఖానలోని వివిధ విభాగాల హెచ్‌వోడీలు డాక్టర్ జార్జ్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రవిశేఖర్, డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ షర్మిల, డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ నరేందర్, గాంధీ దవాఖాన సైకియాట్రి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేశ్, అనుపమ, కృష్ణ చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేరేడ్‌మెట్‌లో వైద్య శిబిరం



సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): మాసిక ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో అనేక విజయాలను సాధించగలుగుతామని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలియా పర్వీన్, రాజ్ ఆచార్య పేర్కొన్నారు. నేరేడ్‌మెట్‌లోని హెలెన్ కెల్లర్ పాఠశాలలో మంగళవారం మానసిక ఆరోగ్యంపై వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా నెలపాటు ఫస్ట్ ఎయిడ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్యశిబిరంలో పాఠశాల, ఆడియాలజీ అండ్ స్పీచ్-లాంగ్వేజ్ పాతోలజీ (బీఏఎస్ఎల్‌పీ) డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



హంస హోమియోపతిక్ మెడికల్ కాలేజ్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేశ్ అక్కలాదేవి, వైద్యులు డాక్టర్ ప్రభాకర్ కరోడ, డాక్టర్ శ్రీనివాస్ చింత, డాక్టర్ జస్టినా స్టీఫెన్ తదితరులు

– సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ)

- వంద శాతం ఆక్యుపెన్సీ నమోదు
- ఎయిర్‌పోర్టుకు తిరిగే పుష్పక్ బస్సుల కంటే అతి తక్కువ చార్జీలు
- నగరానికి మరో వెయ్యి విద్యుత్ బస్సులు
- ఒలెక్ట్రా సంస్థతో ఆర్టీసీ యాజమాన్యం ఒప్పందం




# విద్యుత్ బస్సులన్నీ ఫుల్

సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ గ్రేటర్ జోన్‌లో గత నెల కొత్తగా ప్రవేశపెట్టిన 25 విద్యుత్ ఏసీ బస్సులలో వందశాతం వరకు ఆక్యుపెన్సీ రేషియో నమోదవుతుంది. ఈ 25 బస్సులలో 10 బస్సులు పుష్పక్ పేరుతో ఎయిర్‌పోర్టు వరకు నడిపిస్తున్నారు. మిగిలిన 15 బస్సులు బాచుపల్లి నుంచి వేవ్‌ర్యాక్, సికింద్రాబాద్ నుంచి వేవ్‌ర్యాక్ వరకు రెండు మార్గాలలో నడిపిస్తున్న ఆర్టీసీకి మంచి లాభాలే వస్తున్నాయి. నగరంలో ఈ రెండు మార్గాలలో నడుస్తున్న విద్యుత్ ఏసీ బస్సులలో ఐటీ, బ్యాంకు, ఇతర రంగాలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారని అధికారులు చేసిన సర్వే ద్వారా తెలుస్తుంది. ఈ విద్యుత్ బస్సుల గురించి ప్రత్యేక సిబ్బందిని నియమించి జోరుగా ప్రచారం చేస్తున్నారు.

### టికెట్ చార్జీలు చాలా తక్కువ..

విద్యుత్ ఏసీ బస్సులలో టికెట్ చార్జీలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించారు. కేవలం రూ.50 నుంచి 60గానే మొదటి స్టాపు నుంచి చివరి స్టాపు వరకు టికెట్ ఛార్జీ నిర్ణయించారు. ఇది మెట్రో ఎక్స్‌ప్రెస్ చార్జిలతో పోల్చితే రూ.5 మాత్రమే అధికం. అలాగే నగరంలో వివిధ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న పుష్పక్ బస్సుల కంటే ఇక్కడ నడుస్తున్న విద్యుత్ బస్సులు చార్జీలు చాలా తక్కువగా నిర్ణయించామని ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు.

### మరో వెయ్యి విద్యుత్ బస్సులు..

ఇప్పటికే ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం ప్రకారం వచ్చే రెండు మూడు నెలల్లో వెయ్యి విద్యుత్ బస్సులు రాబోతున్నాయి. నగరంలో వాయు, శబ్దకాలుష్యం లేకుండా నగరవాసులకు ఆక్సిజన్ స్థాయి పెంచే క్రమంలో విద్యుత్ బస్సులను నడిపించాలని నిర్ణయం తీసుకున్నారు. వీటిలో 50 బస్సులను మాత్రమే ఏసీగా మార్పు చేసి, మిగిలిన వాటిని నాన్ ఏసీ బస్సులుగా నడిపిస్తారు. టికెట్ చార్జీలు కూడా ఈ బస్సులో తక్కువగా ఉంటాయి. విద్యుత్ బస్సుల కోసం ఒలెక్ట్రా సంస్థతో ఆర్టీసీ యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకున్నది.

### ఇబ్రహీంపట్నం టు జేబీఎస్...
#### పది మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

నగరంలో ఇబ్రహీంపట్నం నుంచి జేబీఎస్ వరకు పది కొత్త సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తూ మంగళవారం ఆర్టీసీ గ్రేటర్ జోన్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వీటిలో ఇబ్రహీంపట్నం నుంచి ఐదు బస్సులు, జేబీఎస్ నుంచి ఐదు బస్సులను కేవలం 9 స్టాపులతో ప్రతి 20 నిమిషాలకు ఒక సర్వీసు ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. టికెట్‌ను రూ.60 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సర్వీసులు ఈ నెల 12 నుంచి రాకపోకలు సాగించనున్నట్లు ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక
- లింగోజిగూడ డివిజన్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం



*బీఆర్ఎస్ లింగోజిగూడ డివిజన్ ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక నాయకుడు పార్శపు శ్రీధర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్బీనగర్ నియోకవర్గం ఎస్సీ విభాగం నాయకులు చిరంజీవి, ఆడాల రమేశ్, జోగు రాములు, మల్లెపాక యాదగిరి తదితరులు*

ఎల్బీనగర్, అక్టోబర్ 10: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక సమన్వయ కమిటీ సభ్యుడు పార్శపు శ్రీధర్ ఆధ్వర్యంలో లింగోజిగూడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. లింగోజిగూడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాల వేసిన అనంతరం లింగోజిగూడ గ్రామంలో కాలనీల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం లింగోజిగూడ కమ్యూనిటీ హాల్‌లో ఐక్యవేదిక సమావేశం నిర్వహించి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తీర్మాణించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక సమన్వయ కమిటీ నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేశ్, జోగు రాములు, మల్లెపాక యాదగిరి, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్య, కొంగర మహేశ్, ప్రమీల, స్థానిక నాయకులు పార్శపు శ్రీధర్, దేవరాజు, మధు, లక్ష్మీదుర్గా, ఆనంద్, లక్ష్మీప్రసన్న, సరళ, చిత్రం సాయి, దిలీప్, యశ్వంత్‌తో పాటు సుమారు 100 మంది పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ చైర్‌పర్సన్ తొలిగింపు

కంటోన్మెంట్, అక్టోబర్ 10: బోయిన్‌పల్లి వ్యవసాయ యార్డు పాలకమండలి చైర్‌పర్సన్ రాగిరి హారికను తొలిగిస్తూ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ జీఓ జారీ చేసింది. రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు చైర్‌పర్సన్‌ను తొలిగిస్తున్నట్లు, ఇది వెంటనే అమల్లోకి వస్తుందని జీఓలో పేర్కొన్నారు. త్వరలోనే మార్కెట్ చైర్మన్ పదవికి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. చైర్‌పర్సన్‌ను తొలిగింపు అంశం మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది

## తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గం



మునిపల్లె శ్రీనివాస్, అధ్యక్షుడు

ఆర్కేపురం, అక్టోబర్ 10 : తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మునిపల్లె శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మునిపల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.వి.ఆర్.వి. భాస్కరమూర్తి, కోశాధికారిగా ఎన్.రఘునందన్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మంగు రాఘవరావు, వైఎస్ఆర్ శ్రీనివాస్, కరణం సుబ్బారావు, నందిరాజు లక్ష్మీనారాయణ, సుబ్బారావు, వైష్ణవి క్యాటర్స్ ప్రసాద్, పంద్రంగి రామకృష్ణ తదితరులు ఉన్నారు.



### శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన

హెచ్‌పీసీఎల్ శక్తి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బాలాజీనగర్ డివిజన్ కైత్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై ఇస్రో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ వినోద్ బోత్లే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ శక్తి క్లబ్ అధ్యక్షురాలు వారిజె చెరువు, ఉపాధ్యక్షురాలు హారతి శాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 10